


వడ్లమన్నాటి లక్ష్మీప్రసన్న

కార్తీకమాసపు చలి రోజులు. మంచు పొరలింకా విడలనే లేదు. ఉదయం ఏడుగంట అవుతున్నా ఎండ పొడ ఎక్కడా కనిపించటం లేదు. 'సూర్య భగవానుడింకా నిద్ర నుంచి మేలుకో లేదా?' అన్నట్లుంది వాతావరణం.

ముప్పావుగంట లేటుగా... బద్ధకంగా ఒళ్ళు విరుచుకుంటూ వచ్చిన పూరీ — రేణిగుంట ఎక్స్‌ప్రెస్— నా క్కాసేపు విశ్రాంతి కావాలి బాబూ! అన్నట్లుగా — విజయవాడ స్టేషనులో పట్టాలమీద పట్టుబట్టి ఆగిపోయింది!

"ఇంకా టైముంది గదా! కాసేపాగి ఎక్కుదాంలే రైలు!" అన్నట్లుగా లేదు ప్రకృతి. ప్రియురాలి వలపు స్పర్శలోని వెచ్చదనాన్ని పదేపదే గుర్తుకు తెస్తూ...విరహం విలువను మరింత పెంచుతోంది—వణికించేచలి!

స్టేషనులోకన్నా పెట్టెలో అయితే కాస్త వెచ్చగా ఉంటుందని — కంపార్టుమెంటు వైపుకు వడివడిగా అడుగులు వెయ్యబోయిన నేను ఆ దృశ్యం చూసి... నిశ్చేష్టుణ్ణైపోయాను! చేతిలోని బ్రీఫ్‌కేస్ పట్టుతప్పిజారి క్రిందపడిపోయింది. దాన్ని మళ్ళీ చేతో అందుకుని ఎవరోతరుముతున్నట్లు—ఆ దారుణకృత్యం జరుగుతున్న చోటికి వెళ్ళాను. అతనింకా ఆ పని మానలేదు.

"ఏయ్ మిస్టర్! ఆపు! ఏమిటా అన్యాయం?" అంత పెద్ద టి.సి. ని నేనలా ఎలా అనగలిగానో నాకే అనూహ్యం!

అతను చేతికి విశ్రాంతి కల్పించి ఒక్క క్షణం నాకేసి అదోలా చూశాడు.

"నువ్వెవడివోయ్.. నన్నదిలించటానికి? ఇది నా (మా) సంస్థానం! ఇక్కడ నాకు స్థానబలిం ఎక్కువ! నేనేం చేసినా నాకు అడ్డులేదు!" అన్నట్లుంది అతని చూపు.

నేను దాన్ని కాతరు చెయ్యకుండా నిర్లక్ష్యంగా అన్నాను.

"ఎందుకిలా రాక్షసుడిలా ప్రవర్తిస్తున్నావు? ఏమిటి అతను చేసిన నేరం?"

"నేరం అని నెమ్మదిగా అడుగుతారేమిటండీ! దారుణ మయిన నేరమయితేను...!" కటువుగా ఉన్నాయతని మాటలు.

"ఏమిటో అది?" సాధ్యమయినంత వ్యంగ్యం చిలకరించాను.

"ఏమిటా?! బయటి నుంచి ట్రెస్పాస్ చేసి స్టేషను లోనికి ప్రవేశించి ప్లాట్‌ఫారాల మీద అడుక్కోవటమే వీడి తప్పు! అందుకు వీణ్ణేం చేసినా ఫరవాలేదు! పాపం కానేకాదు!" పళ్ళు నూరుతున్నాడు టి సి అతను ప్లాట్‌ఫామ్ ఇన్‌ఛార్జి టి. సి. అట.

నేనోసారి ఆ శాల్తీని పరికించి చూశాను. గోచీపాత మినహా వంటిమీద ఎలాంటి ఆచ్ఛాదనా లేదు. తల మీద జుట్టు, గడ్డం వివరీతంగా పెరిగి వికృతంగా ఉన్నాడు కారు నలుపు మలాం చేసినట్లున్న దేహచ్ఛాయ, పలకరించే ఎముకలు! తిండికోసం కలవరించే పొట్ట! "నన్ను రక్షించటానికి నువ్వు దేవుడిలా దిగి వచ్చావు గానీ లేకపోతే ఈ పాటికి టి. సి. చేతిలో నేను ఇంకా..." అన్నట్లు దీనంగా చూస్తున్నాడు నా వైపు. అతని చూపుకు నా గుండె తరుక్కుపోయింది. హృదయం మారు మూలల్లో ఉన్న మానవత్వం కదలి కదలి... పెల్లుబికి పైకొచ్చింది.

జుగుప్స నిండిన కళ్ళతో ఆ టి. సి. వైపు చూస్తూ—

"అందుకని అమానుషంగా ప్రవర్తిస్తావా? అతన్ని గొడ్డును బాదినట్లు బాదుతావా ఆ క్రరతో..." అన్నాను కఠినంగా.

ఎందుకనో టి. సి. కొంచెం తగ్గాడు. ప్లాట్‌ఫామ్ ఇన్‌ఛార్జి టి.సి. బెగ్గర్స్‌ని అమానుషంగా బాదుతున్నాడని — ఈ ఘాతుకాన్ని వెంటనే అరికట్టాలని — నేను కంప్లెయింట్ పుస్తకంలో రాస్తానని భయపడ్డాడేమో మరి? పైగా అప్పటికే అక్కడికి చాలా మంది ప్రయాణీకులు గుమిగూడారు చోద్యం చూద్దామని.

"మీకు తెలియదు సార్! వీళ్ళు పట్టి దొంగ వెధవలు! ఉదాహరణకి వీణ్ణే చూడండి! మీవైపిలా జాలిగా చూస్తున్నాడుగదా! అని దయతలచి వదిలి పెట్టావే అనుకోండి!..."

టి. సి. మాటకు అడ్డుతగిలాను నేను "ఏం చేస్తాడు? అడుక్కుంటాడు...!

పొట్టతిప్పలు గదా!" అన్నాను.

"భలేవారు సార్ మీరు! అలా ఏం చెయ్యడు వీడు!"

"ఏం చేస్తాడు మరి ?"

"ఏమరుపాటుగా ఉన్న ఏ ప్రయాణీకుల సామాన్లో ఎడిపాలవుతాయి! ఎక్కడో దూరా భారాన్నుంచి వస్తున్న వాళ్ళెంత ఇబ్బందికి గురవుతారో మీరాలోచించండి ?"

గొంతు తగ్గించి సంజాయిషీ చెపుతున్న ట్లుగా అన్నాడు టి. సి.

"ఇట్సాల్ రైట్! కాని వాణ్ణి కొట్టే హక్కు మాత్రం మీకు లేదు. కావాలంటే స్టేషన్ బయటకు పొమ్మని గట్టిగా చెప్పండి!" అని ప్రయాణీకుల వేపు చూస్తూ "ఏమండీ మీరేమంటారు ?" అన్నాను. మీరు చెప్పిందే సబబన్నట్లు తలలూపారు అందరూ. టి.సి. ముఖం చిన్న బోయింది. అయినా వెంటనే తేరుకుని "పోరా! పో! ఈయన పుణ్యమా అని — సువ్విన్నాళ నా చేతిలోంచి తేలిగ్గా బయటపడి పోయావ్! మళ్ళీ ఈ ఛాయలకొచ్చావా ?! డొక్క చీరేస్తాను జాగత్త!" అంటూ బెదిరించాడు టి. సి. వాణ్ణి.

వాడు బ్రతుకుజీవుడా! అన్నట్లు నాకు పదేపదే నమస్కారాలు చేసి... ఎందుకయినా మంచిదని టి సి. కి కూడా మరొకటి పారేసి చిన్నతరహా పరుగులాంటి నడకతో ప్లాట్ ఫామ్ చివరకి పారిపోయాడు. అక్కడ జేరిన ప్రయాణీకులంతా వింత చూసి బెదరి పోయారు.


టి.సి. ని చిన్నబుచ్చినందుకు నా మనసులో బాధ కలిగింది. పైగా నా మాటమీద టి సి. వాణ్ణి విడిచిపెట్టాడు. అందుకని అతనితో స్నేహం కలపదలచాను. "థాంక్యూ వెరీ మచ్! రండి! మీకభ్యంతరం లేకపోతే కాంటీన్‌లో కాస కాఫీ తాగుదాం!" అన్నాను అతని చెయ్యి నొక్కి వదిలేస్తూ.

అతను ఓ సెకండు నావైపే దోలా చూసి... ఏమనుకున్నాడో ఏమో "సరే! పదండి!" అన్నాడు.

కాంటీన్ ప్రయాణీకులతో కళకళ లాడు తోంది. ఓ రెండు టేబులు కాస ఖాళీగా ఉంది ఇద్దరం కుర్చీలలో పక్క పక్కగా కూర్చున్నాం బ్రీఫ్‌కేసు నా పక్కన కింద పెట్టాను. కాఫీ టిఫిన్ సేవిస్తూ ఇండియాలో బెగ్గర్స్ ప్రాబ్లమ్ గురించి విపులంగా చర్చించుకున్నాము. అయితే మా ఇద్దరి అభిప్రాయాలు అన్నిచోటా కలవలేదు. నేను వారికి సానుభూతి ఎక్కువ చూపిస్తే... అతను వారిపట్ల కఠిన ధోరణినే వ్యక్తం చేశాడు. ఇంతలో మైకులోనుంచి ఎనౌన్స్ మెంట్ వినిపించింది.

"యువర్ అటెన్షన్ ప్లీజ్!..."అంటూ దాని సారాంశం – పూరీ రేణిగుంట ఎక్స్ ప్రెస్ రైలు ఆరవనంబరు ప్లాట్‌ఫారమ్ నుంచి అయిదు నిముషాలలో బయలుదేర బోతోంది. బయట మంచు పొరలు విడు లుతూ ఉన్నాయి


నాకు కంపెనీ ఇచ్చినందుకు టి. సి కి థాంక్స్ చెప్పి లేవబోతూ – తల పక్కకి తిప్పి చూశాను. అంతే!! ఆశ్చర్యంతో తలమునక లయ్యాను! పక్కన బాంబు పడ్డట్లు అదిరి పోయాను !!


# కాల్గేట్ డెంటల్ క్రీమ్‌తో నోటి దుర్వాసనను ఆపండి... రోజంతా దంతక్షయాన్ని నివారించండి!

కాల్గేట్ 10 మందిలో 7 గురికి వెంటనే నోటి దుర్వాసనను నివారించినదని, భోజనము అయిన వెంటనే కాల్గేట్ పద్ధతిలో పళ్ళ తోముకొంటే ఎక్కువ దంత క్షయమును, ఎక్కువ మందికి అరికట్టిన దని. దంతశాస్త్ర చరిత్రలో పూర్వము ఎప్పుడూ ప్రకటింపబడనట్లు శాస్త్ర పరీక్షలు నిరూపించేయి. ఎందుకంటే : కాల్గేట్ డెంటల్ క్రీమ్‌తో ఒకసారి పళ్ళు తోముకొంటేనే 85% వరకు నోటి దుర్వాసన మరియు దంతక్షయమును కలిగించే సూక్ష్మ క్రిములు పోతాయి.

ఎంత చక్కని పెప్పర్ మెంట్ రుచి కూడ ఉంది—కాల్గేట్ డెంటల్ క్రీమ్‌తో రోజూ పళ్లు తోముకొనుటకు పిల్లలు యిష్టపడతారు!




శుభ్రమైన, తాజా శ్వాసకు మరియు తెల్లగా మెరిసే పళ్లకు... కాల్గేట్ కొనండి

పళ్ళను తెల్లగా చిగుళ్ళను ఆరోగ్యంగా, నోటిని తాజాగా ఉంచేందుకు కాల్గేట్ టూత్ బ్రష్‌లనే వాడండి! మీ కుటుంబంలోని ప్రతివారికి అనువైన విధంగా 18 రకాలలో లభిస్తాయి!

DC.G.56 TL

వాడు! ఇందాకటి బెగ్గర్!! టి. సి చేతిలో చావు దెబ్బలు తింటుంటే – నేను అడ్డుపడి తప్పించిన బిచ్చగాడు! మళ్లీ ఎప్పుడొచ్చాడో ఏమో ...! నా కుర్చీ పక్కగా ముడుచుకు కూర్చుని కిందపెట్టిన నా బ్రీఫ్ కేసు మీద చెయ్యివేసి తన హస్త లాఘవాన్ని చూపించ బోతున్నాడు!! నేనూ టి. సి మా ధోరణిలో మేముండటంచేత వాణ్ణి ప్రత్యే

# బెగ్గర్ జిందాబాద్

కంగా చూస్తేగాని గమనించలేని స్థితిలో ఉన్నాము – ఇంతకు ముందు నించీ. ఇంకో సెకండు నేను గమనించకుండా ఉంటే...! ఆ బెగ్గర్ వాడి అదృష్టాన్ని అభినందించుకుని ఉండేవాడు! కానీ నేను జరుగుతున్న సంఘటనను టి. సి కి చూపించటంతో పాపం దురదృష్టమే వాణ్ణి పలకరించింది!


టి. సి. ఉగ్రుడయిపోయాడు "ఏరా! రోగ్! ఇప్పిందాక రక్షించిందే ఆయనయితే... ఆయన సామానే కాజేయటానికి పాల్పడతావ్రటా? ఇప్పిసారి ఆ దేవుడు గూడా రక్షించలేడు!" అంటూ ఇందాకటి కర్రపెట్టి బెగ్గర్ వీపు మీద బాద సాగాడు. "మాశారా సార్! ఇందాక మీరేమేమో చెప్పారు! ఎంతో సానుభూతి చూపించారు!, ఇప్పుడు చెప్పండి వీళ్లను కొట్టాలో ... ఏంచెయ్యాలో...?!" అన్నాడు కొడుతూనే ... నన్నుద్దేశించి.

బ్రీఫ్‌కేస్ చేతిలోకి తీసోకుని...వడివడిగా ట్రెయిన్ వేపు కదలి వస్తున్న నేను- ఈసారి ఓడిపోయినట్లుగా ముఖంపెట్టి ... రెండు పెదవులను బంధించటం మినహా ఏమి చెయ్యలేకపోయాను. నా మనసే నన్ను అపహాస్యం చేస్తున్నట్లుగా ఉంది. కదులుతున్న రైల్లోకి ఎక్కిన నాకు టి. సి – బెగ్గర్‌ను కొడుతున్న చప్పుడింకా వినిపిస్తూనే ఉంది.



కుమారి టాబ్లెట్
(Registered)
ఆలస్యమైన గృహిణిప్పుడు దీనిని కోరుతుంది. పెద్ద కెమిస్టులందరు 1940 నుంచి అమ్ముతున్నారు.
ఏసువు లేబిలు రు. 8-00
ఆకుపచ్చ లేబిలు రు. 10-00
ఉచిత మెడికల్ లిటరేచరుకు ఇంగ్లీషులో వ్రాయండి.
M/s SOLAR DRUG Co. (A.P.)
Calcutta 700040.
ఆంధ్రప్రదేశ్‌లో ప్రాతినిథ్యం లేనిచోట్ల స్టాకిస్టులు కావలెను.

గృహిణులకు శుభవార్త!
కరెంటు కవ్వం
5 నిముషములలో వెన్న తయారు
నెలకు 5 పైసలు కరెంటుఖర్చు
ధర రు. 220/- మాత్రం
తయారీ దారులు:
సోనో విజన్,
ఏలూరు రోడ్, విజయవాడ-2.


మీ కుటుంబ ఆరోగ్యరక్షణి
పెదు వైద్యవిధానాలు అనే తెలుగు పుస్తకంలో కంచంరకాల రోగాలకు రోగలక్షణాలు, వాటినివారణకు, ఇంగ్లీషు, ఆయుర్వేద, ప్రకృతి, మూలిక, హోమియో అను 5 విధానాల మందులు, అర్హత అనుభవంగలడాక్టర్లు వివరించారు. మందులు అందుబాటులోలేనపుడు, యింట్లోవారికేఅల్లం జీలకర్ర, వెల్లుల్లి, మిరియాలు, యింగువవంటి వాటితోరోగాలు నయం చేసుకొనే పద్ధతులు కూడా వివరించారు. గృహస్థులకు, నిరుద్యోగులకు ఉపయోగం. ఇది మీ వద్ద ఉంటే ఏరోగానికి కంగారు పడకుండా మీ ఇంట్లో 5 పెద్దడాక్టర్లు ఉన్నట్లుగా రక్షణ నిస్తుంది. దీని ఉపయోగం అందరికీ తెలియటానికిగాను, యీపుస్తకంధర పోస్టేజితో రూ. 20అయినా, వెంటనేవ్రాసి తెప్పించుకొనే వారికి తగ్గింపు ధరతో రూ.15లకే పంపబడుతుంది. ఈతగ్గింపు ప్రస్తుత ప్రతులుమాత్రం ఉన్నంతవరకే. మీ పుస్తకం కొరకు దేశసేవ ప్రచురణలు, అశోకనగరు, ఏలూరు-2, A P కి వ్రాయండి.

ఋతుక్రమం ఆలస్యమైతే?
విచారపడవద్దు ప్రఖ్యాతిగాంచిన "దేవిపిల్సు" వాడండి
'దేవి పిల్సు' ముఖ్యంగా ఆలస్యమైన, క్రమముగాకాక పోయిన, బాధతోకూడిన, లేక ఆగిపోయినబహిష్టకు దేవిపిల్సు బాగుగ గుణమిచ్చును

1 అన్నిసందర్భములలోను శీఘ్రముగాను, అమోఘముగాను పనిచేయును —
2 ఏస్థితిలోను ఆరోగ్యమునకు ఎట్టిహాని కలిగింపదు
Full Course/28 Tablets
Half Course/14 Tablets
ప్రతిచోటదొరకును
Mfrs: SEENU & CO., MADRAS-21.
Stockists: City Pharma Distributors, vijayawada-1.


## అవీ - ఇవీ - అన్నీ

### ప్రేమ – పెళ్లి

సినిమా స్టైలులో హాస్య నాటిక. రచన: శ్రీ కె. బాలచంద్ర్ పాటిల్. శ్రీ జంధ్యాల 16 పేజీలు: ఈ పుస్తకం నాటక సంఘాలకు, కళాకారులకు ఉచిత బహుమతి.

### లక్ష్మి సిద్ధాంతి

నెండితెర నవల. రచన: ప్రేమ్‌చంద్. కథనం: శ్రీమతి రూప్సిరాణి. 64 పేజీలు. వెల ఒక రూపాయి. ప్రచురణ అనామిక పబ్లికేషన్స్. ఈ రెండు పుస్తకాలు కావలసినవారు నవయుగ ఫిలింస్, విజయవాడ–3కు వ్రాయగలరు.

### వేడిగాలి

కవితా సంకలనం. రచన శ్రీ సలంద్ర, 46 పేజీలు, వెల రు 2–50 ప్రతులకు. రచయిత, 8–5–402, అంబేద్కర్‌రోడ్, నిజామాబాద్. నేక అరుణా బుక్‌హౌస్, స్టేషన్‌రోడ్, విజయవాడకి వ్రాయవచ్చు.

### గమనిక

పోయిన వారం మధ్య పుటలలో వేసిన 'దీపావళి శోభ' ఫోటో పంపినది శ్రీ ఏ.బి. శంకర శాస్త్రి అని గమనించ గోరుతాము.

సం.


Printed and Published by S. NageswaraRao at the Andhra Patrika press, MallikarjunaRao Street, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna